www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

శుక్రవారం 05-06- 2026
సంపుటి: 2 సంచిక: 41

ఆసిఫాబాద్
Asifabad

హైదరాబాద్
Hyderabad

ఎడిటర్ : జాదవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 04
వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ , అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460



## ఇండియా కూటమి పక్షాల భేటీ

**హైదరాబాద్ 04:** ఈ నెల 8న ఇండియా కూటమి పక్షాల భేటీలో వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం, కూటమిలో నెలకొన్న అభిప్రాయ భేదాల నేపథ్యంలో విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు 8 న ఢిల్లీలో భేటీ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడి కార్యాచరణ ప్రకటించడం, ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేయడం ఈ భేటీ ప్రధాన లక్ష్యాలు. ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, నిరుద్యోగం, పరీక్షా పత్రాల లీకేజీలు వంటి ప్రజా సమస్యలపై సంయుక్త పోరాటానికి వ్యూహాలు ఖరారు చేయనున్నారు.




## ఈ నెల 15 వరకు ధాన్యం కొనుగోళ్లు

**మంత్రి ఉత్తమ్ కుమర్**

**హైదరాబాద్ 04:** తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ నెల 15 వరకు ధాన్యం కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ధాన్యం నిల్వలు అధికంగా ఉన్న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. యాసంగిలో ఇప్పటి వరకు 70.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.



## తెలంగాణలో త్వరలో 1,597 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్!

**హైదరాబాద్ 04:** తెలంగాణలోని నిరుద్యోగులకు భారీ శుభవార్త చెప్పేందుకు సీఎం రేవంత్ సర్కార్ సిద్ధమైంది. త్వరలో 1,597 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సీఎం రేవంత్ వివిధ శాఖల్లో 1800 పోస్టుల భర్తీకి జూన్ నెలలో నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా సీఎం ఆదేశాల మేరకు పలు శాఖల్లో 290 పోస్టుల భర్తీకి టిజి పిఎస్ సి. నోటిఫికేషన్లు విడుదల చేసింది. మరో 1597 పోస్టుల భర్తీకి చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డి ఆమోదించినట్లు సమాచారం.



2వ పేజీలో...

## నారాయణపేట ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటన

**నారాయణపేట04:** మక్తల్ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం (ఓబిఐఎమా) పనుల పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్‌ను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి ఈరోజు బెంగుళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా



## కార్మికులను ప్రభుత్వం మోసం చేసింది

**ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్ 04:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, కార్మికులను మోసం చేస్తోందని, ఆరు డీఏలను పెండింగ్‌లో పెట్టడం దారుణమని ఆరోపించారు. పటాన్‌చెరువు సిగాచి పరిశ్రమలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం విషయంలోనూ ప్రభుత్వం అన్యాయం చేసిందని దయ్యబట్టారు. జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, సింగరేణి కార్మికులను వంచించిందని, రెండేళ్లు గడుస్తున్నా పీఆర్సీ ప్రకటన లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యంగా

**రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు**
**కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**
**ఇప్పటికే నాలుగు ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపన**
**రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు**
**సందేహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4788**
**వాట్స్ యాప్ నెంబర్ 8247619983**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

2వ పేజీలో...


**హైదరాబాద్04:** తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలోని తాలిమ్ లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణ పనులను గురువారం నాడు మంత్రి పరిశీలించారు. అంతకుముందు సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని మంత్రి స్పష్టంచేశారు. గత బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచింది. ఒక్క శాతం పెంచిన కూడా వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందనే ఆలోచనతో ప్రజాకోణంలో నిర్ణయం తీసుకొని




## అమీర్‌పేటలో షాపింగ్ కాంప్లెక్స్‌కు మంటలు

**ఫైర్ సిబ్బందితో కలసి మంటలనార్పిన హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు**

**హైదరాబాద్, జూన్ 04:** అమీర్‌పేటలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో చెలరేగిన మంటలను ఫైర్ సిబ్బందితో కలిసి హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు అదుపులోకి తెచ్చాయి. పక్కనే ఉన్న దుకాణాలకు, ఇతర భవనాలకు మంటలు వ్యాపించకుండా నియంత్రించాయి. అమీర్‌పేట నుంచి ఎస్ ఆర్ నగర్ వెళ్తున్న మార్గంలో మెట్రో పిల్లర్ నంబరు 1043 సమీపంలో ఉన్న రెండంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. హైడ్రా కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు అందగానే.. అదే సమాచారం క్షేత్రస్థాయిలో ఉన్న డీఆర్ ఎఫ్ బృందాలకు పంపారు. వెంటనే అక్కడకు చేరుకుని.. ఫైర్ సిబ్బందితో కలిసి మంటలనార్పే పనుల్లో డీఆర్ ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. వెనుక వైపు ఉన్న మెస్‌తో పాటు.. పక్కనే ఉన్న దుకాణాలకు మంటలు వ్యాపించకుండా ఫైర్ ఇంజిన్లు మంటలార్పాయి. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆర్ ఎఫ్ వో జయప్రకాష్‌తో పాటు ఎస్ ఎఫ్ వో చంద్రశేఖర్, డీఆర్ ఎఫ్ సభ్యులు 20 మంది మంటలను ఆదుపు చేసిన వారిలో ఉన్నారు.





## కూటమి నాయకులు అమరావలో ఉండాలి తెలంగాణలో కాదు

**హైదరాబాద్04:** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంశంపై తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. ఏపీ కూటమి నాయకులు అమరావతిలో ఉండాలి తెలంగాణలో కాదని అన్నారు. ఆంధ్రా నాయకులు ఏపీకి, తెలంగాణకు మధ్య షటిల్ ట్రిప్స్ వేయడం మానేయాలి. తెలంగాణ గురించి వదిలేసి ఏపీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. పవన్ కళ్యాణ్ తన భాషను మార్చుకోవాలని అయన అన్నారు.




## క్రీడలను ప్రోత్సహిద్దాం.. మంచి విద్యార్థులను తయారు చేద్దాం

**ఎంపి ఈటల రాజేందర్**

**రంగారెడ్డి04:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2026 ముగింపు ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో చేసిన గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకాలంలో పొద్దున్నుంచి రాత్రి దాకా చదువు తప్ప ఇంకోటి లేదు. అదొక్కటే సరిపోదు, సంపూర్ణత్వం ఇవ్వదు. విద్యార్థికి తనకాళ్ళ మీద తను నిలబడేలా విద్య ఉండాలి తప్ప.. మార్కులే పరమావధి కాకూడదు. అన్నిటినీ తట్టుకొని నిలబడే మానసిక స్థైర్యం అందించేవి క్రీడలు. ప్రభుత్వంతో పాటు అనేక మంది క్రీడాభిమానులు కలిసి ఈ క్యాంప్ నిర్వహించారు. కోచింగ్ ఇచ్చిన టీచర్లకు, ఓపికగా తీసుకువచ్చిన తల్లిదండ్రులకు, నిర్వాహకులకు, అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు. మనం కనకూడని వినకూడని అనేక రుగ్మతలు వెంటాడుతున్నాయి.. వాటి నుంచి దూరం చేయగలిగిన సత్తా క్రీడలకు ఉంది. క్రీడలను ప్రోత్సహిద్దాం మంచి విద్యార్థులను తయారు చేద్దామని అన్నారు.




## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం..

**ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు**

2వ పేజీలో...

**హైదరాబాద్04:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు.

# మహాగాంలో గాలివాన బీభత్సం

-- నాలుగు ఇళ్ల రేకులు ఎగిరిపడి భారీ నష్టం
-- విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలమట్టం
-- అంధకారంలో గ్రామం

**జననినాదం,సిర్పూర్(యు),జూన్ 04:** సిర్పూర్ (యు) మండలంలోని మహాగాం గ్రామంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వీచిన బలమైన ఈదురుగాలులకు గ్రామంలోని నాలుగు ఇళ్ల రేకులు ఎగిరిపడి తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో సంబంధిత కుటుంబాలు భారీ ఆస్తి నష్టాన్ని ఎదుర్కొన్నాయి.గాలివాన ధాటికి గ్రామంలో అనేక చెట్లు నేలమట్టం కాగా, పలు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో గ్రామమంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో మహాగాం గ్రామం రాత్రి వేళ పూర్తిగా అంధకారంలో మునిగిపోయింది. ఈ ఘటనలో సెడ్మకి విష్ణు, కాంత్ మడావి, కృష్ణ సాయి, రే లక్ష్మణ్, మడవి లింగు తదితరులకు చెందిన ఇళ్ల రేకులు పూర్తిగా ఎగిరిపడి భారీ నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న వెంటనే మహాగాం సర్పంచ్ సెడ్మకి జానేరావు సంబంధిత అధికారులకు సమాచారం అందించి నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని కోరారు.సర్పంచ్ సమాచారం మేరకు సిర్పూర్ (యు) ఆర్ఐ నవీన్, జీపీ ఓ శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి నష్ట వివరాలను నమోదు చేశారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించి తగిన సహాయ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.పరిశీలన సమయంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు శ్రీరామ్, షేకు తదితరులు పాల్గొన్నారు. నష్టం వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికారులు వెల్లడించారు.









# చిన్నపాటి వర్షానికే కరెంట్ కోతలు

**అంధకారంలో వాంకిడి మండల గ్రామాల ప్రజలు**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 04:** ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని పలు గ్రామాల్లో చిన్నపాటి వర్షం కురిసినా విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని, దీంతో గ్రామాలు చీకట్లో మగ్గిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేలికపాటి గాలివానకే విద్యుత్ లైన్లు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు మొరాయించడం వంటి సమస్యలతో గంటల తరబడి కరెంట్ లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. రాత్రి వేళల్లో పిల్లలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి పాత లైన్లు, కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఎనిమిది మంది అరెస్ట్.. రూ.39 వేల నగదు, 7 మొబైళ్లు స్వాధీనం**

**జననినాదం, సిర్పూర్ (యు) 04:** మహాగావ్ గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో గురువారం ఈ దాడులు నిర్వహించారు. పేకాట నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిర్పూర్ మండలం మహాగావ్ గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పట్టుబడ్డారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారి వద్ద నుంచి రూ. 39 వేల నగదు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన వారిలో కొడప గంగారాం, మడావి దుర్నాథ్ (పటేల్‌గూడ), జాదవ్ అంబాజీ, ఆడే గంగారాం (లింగాపూర్), షేక్ నసిరుద్దీన్, షేక్ అబ్బాస్, మహమ్మద్ సలీం ఖాన్ (జైనూర్), మహమ్మద్ జాకీర్ (ఉట్నూర్) ఉన్నారు.



దశరథ్ (కెరమేరి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించబోమని, ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్, సిర్పూర్-యూ ఎస్ఐ విక్రమ్ పాల్గొన్నారు.

# సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 04:** ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉప పాలన అధికారి డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టాలని, ఎన్యుమరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని, సరైన అర్హత గల ఓటర్ల ముసాయిదా జాబితా తయారు చేసి, నివేదికల పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31 తేదీన ప్రచురించాలని తెలిపారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని, జూలై 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం, ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మ్యాపింగ్, ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. లిఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని, విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని, ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లి



వివరాల సేకరణ, ఫారాల పూరింపు, జాబితా పరిశీలన, ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, 2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన, చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ, ఎన్యుమరేషన్ ఫారం లో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6, డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో, ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950, ఆన్లైన్ లో https://voters.eci.gov.in వెబ్ సైట్ లో, ECINET యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు.అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ గ్రామం--సురక్ష జలవాయు గ్రామసభలు

**జననినాదం,తిర్యాణి 04:** మండలంలోని పంగిడి మాధర, మార్కగూడ, గోవెన, మండగూడ, ఉల్లిపిట్ట, దొర్లి, దేవాయిగూడ గ్రామపంచాయతీల్లో గురువారం స్వచ్ఛ గ్రామం--సురక్ష జలవాయు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల పరిశుభ్రత, తాగునీటి నిర్వహణ, వర్షాకాలంలో వ్యాధుల నివారణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో పారిశుధ్య చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ, తాగునీటి శుద్ధి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రజలు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ, ఎంపీడీఓ, తహసీల్దార్, గిన్నెధరి వైద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, తిర్యాణి ఎస్ఐ, విద్యుత్ శాఖ ఏఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 04:**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం, మొక్కజొన్నల దిగుమతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యంతో పాటు గోదాములకు వచ్చిన మొక్కజొన్నలను దిగుమతి చేసి నిల్వ చేయాలని నిర్వాహకులకు సూచించారు. హమాలీల పులి వేతనం



చెల్లింపులపై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తో మాట్లాడి సకాలంలో కూలి డబ్బులు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

**జననినాదం,తిర్యాణి 04:** మండలంలోని పంగిడిమదర గ్రామపంచాయతీ పరిధిలోని సల్పలగూడ గ్రామంలో పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు ఆత్రం తులసిరామ్‌కు చెందిన ఆవులు గురువారం వర్షం సమయంలో ఇంటి సమీపంలోని చింతచెట్టు కింద ఉండగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తులసిరామ్ తెలిపారు. దీంతో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. కళ్లముందే పాడి పశువులు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. తమకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు తులసి రామ్ వేడుకుంటున్నారు.



# ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల 04:** జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని



సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 04:** జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం గొర్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో, నీల్వాయి గ్రామంలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం తరలింపునకు అదనపు లారీలు సమకూర్చాలని తెలిపారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కొనుగోలు కేంద్రం, భీమారం మండలం అర్కపల్లి గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ను సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు. అవసరమైన మేరకు లారీలను సమకూర్చే విధంగా గుత్తేదారులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 04:** ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పునర్వినియోగం, కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు. "స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత జలవాయు" కార్యక్రమం లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. "జల సంరక్షణ -- మన సంరక్షణ"కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, పట్టణాలు వర్షాకాల సన్నద్ధత పై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చుని, నీటి లభ్యత, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ



వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రజా ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, సి.ఐ., వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు, పోలీసు శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోలేటిలో బీజేపీ శిక్షణ తరగతులు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 04:** రెబ్బెన మండలంలోని గోలేటిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో రెండు రోజులుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు - శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబును బీజేపీ జిల్లా నాయకులు కేసరి ఆంజనేయులు గౌడ్, సొల్లు లక్ష్మి మరియు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్ సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ "రాబోయే రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలి. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే" అని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల్లో పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశం



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 04:** ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో రూ.6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ ధర్మేందర్‌లతో కలిసి కలెక్టర్ సందర్శించారు. పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "రూ.6 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి" అని తెలిపారు. భవనానికి రంగులు వేయడం, విద్యుత్ పనులు, కిటికీలు, దర్వాజాలు బిగించే పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 04:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డి ఎ పి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించి నట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చుని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 04:** ఆసిఫాబాద్: పట్టణంలోని దస్నాపూర్‌లో గత అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గురువారం పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధితులకు సుగుణక్క తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. "ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తాం. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయ సహకారాలు త్వరగా అందేలా అధికారులతో మాట్లాడతాం" అని పేర్కొన్నారు. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల వెంటే ఉంటుందని సుగుణక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు తరిఖ్, డైరెక్టర్ మారుతి పటేల్, కౌన్సిలర్ వైరాగడే గోవింద్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఇల్లూరి రాము, మెంగ్రే మోహన్, హరికృష్ణ, వైరాగడే సాయి, మర్రి బాలు, జాడి ప్రసాద్, జాడి తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగలా సాయి, కమలనాథ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, గేడం శ్రీధర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆదాయం వచ్చే పంటలను వేయాలి.

**జయశంకర్ భూపాలపల్లి. జూన్ 4:** పంట మార్పిడి చాలా అవసరమని సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో 60 ఎకరాలలో పంటలు కాలిపోయాయని, నలుగురు మనుషులు కూడా మరణించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను గ్రామ సభలో తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. చెరువు మట్టిని రైతులు పంట పొలాలకు తీసుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు. పంటలు వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో రసాయనాలు చనిపోతున్నాయని, రసాయనం తగ్గిపోవడం వల్ల భూమికి నష్టం జరిగి దిగుబడి తక్కువ వస్తుందని రైతులు వ్యర్థాలు కాల్చోద్దని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభం విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోనే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రుల ఆశ ఉంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను పటిష్టం చేసి నాణ్యమైన ఆహారం విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న భూములకు పట్టాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాళ్ళందరికీ పట్టాలింపించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా అర్హులకు పట్టాలు జారీచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 వేల ఎకరాలలో సర్వే జరుగుతుందని, సర్వే తదుపరి పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 200 కోట్లతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పరిశ్రమలు, గోదాములు నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. 50 కోట్లతో 20 వేల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడేప్పాడు వరకు 4 వరుసల రహదారి అభివృద్ధి చేయనట్లు తెలిపారు. గణపురం రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మత్తులకు 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలు జిల్లాలో విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయని అందులో భాగంగా 4,6,8, 10 తేదీలలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ లలో వార్డు, గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీ లో జరిగే వార్డు, గ్రామసభలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకెళ్లేందుకు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు శాఖల వారీగా కార్యక్రమం రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ లినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఎలాంటి పంటలు సాగు చేయాలో వ్యవసాయ అధికారులు గ్రామ సభలలో రైతులకు వివరించాలని సూచించారు. వర్షాకాలంలో మురుగనీటి నిలువలు లేకుండా మురుగు కాలువలు పరిశుభ్రం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాలు నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. వ్యర్థాలను వేరుచేసి నిర్వహణ చేపట్టాలన్నారు. అటవీ శాఖ ద్వారా వనమహోత్సవం గ్రామపంచాయతీలో మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలి అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటర్ తమ యొక్క ఓటు వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు తప్పకుండా పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వస్తారని తమ వివరాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్,
సిఐ కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, వైద్య, విద్యుత్ ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460